# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 31 జనవరి 2024 | పేజీలు 8


తిరుపతి జిల్లా కలెక్టర్‌గా

# నేడు బాధ్యతలు చేపట్టనున్న లక్ష్మీ షా



కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్**

గృహ నిర్మాణ శాఖ ఎండి నుండి లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. నూతన కలెక్టర్‌కు సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, విమానాశ్రయ డైరెక్టర్ శివప్రసాద్, శ్రీకాళహస్తి, తిరుపతి ఆర్డీఓలు రవి శంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఏర్పేడు తహసిల్దారు శివప్రసాద్, రేణిగుంట తహసిల్దర్ ఉదయ్ సంతోష్ తదితరులు సాదర స్వాగతం పలికారు. బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీ షా బాధ్యతలు చేపట్టనున్నారు.



**నువ్వు ఏం రాస్తావో రాసుకో భయపడేవాళ్ళు లేరు**

సమాచార హక్కు చట్టం బోర్డుకు నోచుకోని కార్యాలయం

02 బ ఆ్లో



**అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి**

కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అదితి సింగ్

04 బ ఆ్లో



**మున్సిపాలిటీలలో ఇంధన పొదుపు చేయాలి**

అడ్వైజరీ సర్వీసస్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణం

వివరాలు 2

పెద్దపులిసంచారం

## ప్రతిరోజు పశువులు మాయం

**చౌడేపల్లి (మేజర్ న్యూస్)**

మండలం లోని దుర్గసముద్రం పంచాయతీ గాండ్లపల్లి గ్రామం అటవిప్రాంతంలో పులి సంచరించడం చూసి భయాందోళనలో గ్రామ ప్రజలు.ప్రతిరోజు యదావిధిగా పశువులను కొండకు తొలుకొని వెళ్ళేవాళ్ళు ఐతే ప్రతిరోజు మేకలు,పశువులు గత నాలుగైదురోజులుగా పశువులు మాయమౌతున్నాయి.అయితే దీంతో గ్రామస్తులు చుట్టుప్రక్కల వెతక డం ప్రారంబించారు.ఒక చోట ఆవు కళేబరం అర్థం తిని మిగతా భాగం అలాగే పడిఉంది.దీన్ని గమనించిన గ్రామస్తులు భయాందోళనకు గురౌతున్నారు.వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



**గాంధీజీ ఆదర్శప్రాయుడు**

గుండాల గోపీనాథ్ రెడ్డి

వివరాలు 3లో

పేరుకే ఉద్యోగులు

# విధులకు రారు..

**ఎస్వీయూలో పాతికపోయిన అధికారులు సిబ్బంది...విసిగిపోయిన విద్యార్థులు బోధనా సిబ్బంది**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ఘన చరిత్ర కలిగిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులకు ప్రత్యేక స్థానం అందిస్తూ పరిశోధనలలో రాష్ట్రంలోని ఉన్నతమైన విశ్వవిద్యాలయంగా పేరుగాంచింది. అటువంటి పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా పరిపాలన భవనం, ఆర్ట్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మేనేజ్మెంట్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలో, ఇంజనీరింగ్ విభాగం,విద్యుత్ విభాగం, వాటర్ రిసోర్స్ విభాగంలో, వివిధ హాస్టల్స్ మెస్ లలో పనిచేస్తున్నటువంటి బోధనేతర సిబ్బందికి ఎటువంటి స్థానచలనం లేకుండా ఒకే ఆఫీసులోనే కొంతమంది పాతుకుపోయారు. ముఖ్యంగా వర్సిటీలోని విద్యార్థుల వసతి గృహ హాస్టల్స్ లలో పనిచేసే సిబ్బంది, మెస్ సిబ్బంది ఒకే చోట కొన్ని పదుల సంవత్సరాలుగా పాతుకుపోయారు.

తిరుపతి కార్పొరేషన్... మేజర్ న్యూస్

మిగతా 2




## ప్రజాపాలనలో విప్లవాత్మక సంస్కరణలు



- సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో ఆర్థిక భరోసా
- సామాజిక న్యాయం సీఎం జగనన్నతోకే సాధ్యం
- అభివృద్ధిలో అగ్రభాగాన చంద్రగిరి..
- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- పాకాల మండలంలో వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమం..
- దామల చెరువు, పదిపట్ల బైలు, వల్లివేడు,
- రమణయ్యగారి పల్లిలో వెల్లువెత్తిన ప్రజాదరణ

వివరాలు 2లో

## వైద్యశాలలో కానరాని పెద్ద డాక్టర్

**ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం...ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, రోగులు**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వేల సంఖ్యలో పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు, పరిశోధకులకు ప్రత్యేక ఆరోగ్య సేవలందించి ఆరోగ్య కేంద్రాన్ని వర్సిటీ స్థాపించినప్పుడే ఏర్పాటు చేశారు. ఇందులో శాశ్వత ప్రాతిపదికన 2 సీనియర్ డాక్టర్లు,2 ఇద్దరు జూనియర్ డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుంది. అయితే గత పది సంవత్సరాల క్రితం డాక్టర్లు అందరూ రిటైర్డ్ కావడంతో ఆ పోస్టులను తాత్కాలిక డాక్టర్లతో భర్తీ చేశారు. ఇందులో భాగంగా ఉన్నతాధికారులు మారే ప్రతి మూడు సంవత్సరాలకు డాక్టర్లు కూడా తరచూ మారుతు ఒడడం ఆందోళనకరమైన విషయం.

మిగతా 2



మొదటి పేజీతరువాయి....

### నువ్వు ఏం రాస్తావో రాసుకో

# భయపడేవాళ్ళు లేరు

చౌడేపల్లి, మేజర్‌న్యూస్:మండలంలోని ఆంధ్రప్రదేశ్ గృహని ర్మాణ సంస్థ సహాయ ఇంజనీరింగ్ వారి కార్యాలయం నందు చట్టం వచ్చి 17 సంవత్సరములు పూర్తైనా ఇప్పటి వరకు సమాచార హక్కు చట్టం 2005 బోర్డుకు నోచుకోలేదు అంటే అక్కడ పనిచేసే సిబ్బంది. చట్టం పైన ఎంతటి నిబద్ధత కల్గిఉన్నారో ఇట్లే అర్థమౌతుంది.తమ విధి నిర్వహణ లో పారద ర్శకత ,జవాబుదారితనం ఉండాలని కేంద్రప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని ఏర్పాటుచేస్తే అమలు చేయాల్సిన అధికారులు తుంగలో తొక్కుచున్నారు.ఇటువంటి అధికారులు మేము విధినిర్వహణ లో అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అఫిడవిట్ ఇవ్వగలరా అంటు విమర్శకులనుండి విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ లో దుర్గసముద్రం బస్టాండ్ దగ్గర హౌసింగ్ బిల్లులు తీసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నారు.దీనిపైన మీ స్పందన ఏమని ఓ పత్రికా విలేకరి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను అడుగ్గా హౌసింగ్ బిల్లులు ఇవ్వలేదని అన్నారు.ఐతే తర్వాత పత్రికల్లో వచ్చిన వార్తాకథనాలకు లబ్దిదారు పేరు తప్పుగా పడిందని ఒక మండల స్థాయి అధికారి ఇలాంటి తప్పులు వార్తలకు భయపడను,నువ్వు ఏంరాస్తావో రాసుకో ,ఇక్కడ ఎవడూ భయపడేవాడు లేడు,నీలాంటి వాళ్ళను చాలా మందిని చూశాను.అంటూ మాట్లాడినాడు.ఇలాంటి అధికారులు ప్రభుత్వ ,ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంటే అందులో వీళ్ళకు కూడా వాటాలున్నాయేమో అని సందేహం కలుగుతుంది.ఇటువంటి అధికారుల వలన ఇటు ప్రభుత్వానికి,అటు సంస్థకు చెడ్డపేరు వస్తుంది.కావున ఉన్నత స్థాయి అధికారులు వెంటనే పరిశీలించి ప్రజా ధనం దుర్వినియోగానికి పాల్పడుచున్న ఇటువంటి అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయో,లేదో చూసి తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.ద

## వైద్యశాలలో కానరాని పెద్ద డాక్టర్

తాత్కాలిక డాక్టర్లు వారి వృత్తికి సంబంధించిన సేవలకు ప్రతిఫలంగా జీతాలు ఇవ్వకపోవడంతో తాత్కాలిక డాక్టర్లు మంచి అవకాశాలు వచ్చినప్పుడు మధ్యలో వెళ్లిపోవడం కూడా జరుగుతుంది. ప్రస్తుతం వైద్యశాలలో 73 సంవత్సరాలు పూర్తయిన ఒక సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ను వైద్యశాలలో నియమించారు. ఈయన వయసు రిత్యా హాస్పిటల్ కి సకాలంలో విధులకు హాజరుకోకపోవడంతో పలువురు రోగులు, వర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు 80 నుంచి 120మంది రోగులు హాస్పిటల్ కు వస్తారు. ప్రస్తుతం హాస్పిటల్ లో ఇద్దరు డాక్టర్లు, ఒకరు సీనియర్ డాక్టర్, ఇంకొకరు జూనియర్ డాక్టర్ ఒకరు వైద్య సేవలను అందిస్తున్నారు. దాదాపుగా సంవత్సర కాలంలో పూర్తిస్థాయిలో అన్ని రకాల జబ్బులకు మందులు, ఇంజక్షన్లు దొరకపోవడం కూడా విడ్డూరంగా ఉంది, బిల్లులు చూస్తే లక్షల్లో పెడతారు. ఇటీవల కాలంలో డూప్లికేట్ మందులు కూడా ఆర్డర్ చేసినట్లు వర్సిటీ క్యాంపస్ మొత్తం సిబ్బందిలో కలవరం రేపుతుంది. సేవ చేయాల్సిన డాక్టర్లు కమీషన్లకు కక్కుర్తిపడి నాణ్యతలేని మందులను కొనడం ఎంతవరకు సబబు అని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన డాక్టర్ల ను నియమించి, సీనియర్ వైద్య అధికారులను విశ్రాంత వైద్యు లను కాకుండా వ్యక్తులను నియమించుకొని హాస్పిటల్ లో సకాలంలో ముందు తెప్పించే విధంగా కృషి చేయాలని విద్యార్థులు విద్యార్థులు నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిప క్షంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు సిబ్బంది ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్**:కుప్పం పట్టణంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ లోని నేతాజీ రోడ్ లోగల మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ను అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తామని దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన మహనీయులు గాంధీజీ ఆయన అందించిన అమూల్యమైన సేవలను, చేసిన త్యాగాలు అందరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, మొదటి వైస్ చైర్మన్ మునస్వామి, వార్డ్ కౌన్సిలర్లు గణపతి, సయ్యద్ అలీ, రంగన్న,అరవింద్ ,ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమారేస్, కో కన్వీనర్ జయశంకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# 107 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పు పంపిణీ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో మంగళవారం 107 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పు పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై పేద విద్యార్థులకు రూ.8వేలు, రూ.10వేలు చొప్పున మొత్తం రూ.9,72,000లు చెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వ్యాపారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలతో మలబార్ గ్రూప్ యాజమాన్యం పేదలకు తమ వంతు చేయూత నిస్తూ ఆదరించడం అభినందనీయ మన్నారు. స్కాలర్ షిప్పు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రతిభావంతులుగా ఎదగాలని ఆకాం క్షించారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూం హెడ్ రెజీష్ మాటాడుతూ నాణ్యమైన, మ న్నికైన బంగారు, వజ్రాభరణాలు అందించడంతో పాటు మలబార్ గ్రూప్ యాజమాన్యం ఆర్జించిన లాభాలలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 శాతం సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పేద మహిళలకు గృహ నిర్మాణాలు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ల తో వారి విద్యాభివృద్ధికి తోడ్పడ ుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, మలబార్ గోల్డ్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో ఇంధన పొదుపు చేయాలి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ... మున్సిపాలిటీలలో ఎనర్జీ ఎఫిషియెన్సీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మున్సిపాలిటీల విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవసరాం చాలా వుందని సిరి ఎక్సర్జి అండ్ కార్బన్ అడ్వైజరీ సర్వీసస్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణం, వెంకట్రామన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయంలో ఎక్కువ భాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే వినియోగిస్తున్నందున, ఇంధనాన్ని ఆదా చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మనం ఇంధన సంరక్షణ కార్యకలాపాలను అమలు చేయాలన్నారు. ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ కార్యకలాపాల గురించి కె.మ ధు మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ మద్దతుతో వివిధ కార్యకలాపాలను ఎలా అమలు చేస్తున్నారో వివరించారు.

డాక్టర్ జి సుబ్రహ్మ ణ్యం. డైరెక్టర్, సిరి ఎక్సర్జి కార్బన్ అడ్వై జరీ సర్వీసెస్, హైదరాబాద్, ఎన్.వెంకట్రామన్ ఇంధన పొదుపు ఆవశ్యకతను, మున్సిపల్ వాటర్ పంపింగ్, స్ట్రీట్ లైటింగ్‌లో శక్తిని ఎలా ఆదా చేసుకోవాలో వివరించారు. శక్తిని ఆదా చేయడం ద్వారా మనం నేరుగా విద్యుత్ బిల్లులను తగ్గించవచ్చు, అదనంగా మనం బొగ్గు, చమురు, గ్యాస్ వంటి వేగంగా క్షీణిస్తున్న వనరులను కూడా సంరక్షించవచ్చని, మన పర్యావరణాన్ని కాపాడేందుకు కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చాన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణా కార్యక్రమాలకు 70 మంది మున్సి పల్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు హాజర య్యారు. శిక్షణా కార్యక్రమానికి ఎస్ఇ మోహన్, మున్సిపల్ ఇఇ చంద్రశేఖర్ హాజరయ్యారు.

# పేరుకే ఉద్యోగులు విధులు రారు...

బాయ్స్ హాస్టల్స్ ఆఫీసులలో, బాలికల హాస్టల్ ఆఫీసులలో కూడా సిబ్బంది 10 సంవత్సరాలకు పైగానే పాతుకుపోయారు. గతంలో ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన ఒక వ్యక్తి కొన్ని లక్షల రూపాయల మొత్తంలో వార్డెన్ సంతకాలను పెట్టి యూనివర్సిటీ కి పెద్ద స్థాయిలో నష్టం కలిగించినట్లు సమాచారం. ఆ వ్యక్తిపై యూనివర్సిటీ అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని వర్సిటీలోనీ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. హాస్టల్ ఆఫీసు సిబ్బంది ద్వారా ఎంతోమంది వార్డెన్లు కూడా బలికావడంతో, బాలుర హాస్టల్స్ వార్డెన్ గా ఉండేందుకు ఎవరు అధ్యాపకులు, ఆచార్యులు ముందుకు రాకపోవడం బట్టి వారి స్థాన చలనం లేకుండా ఒకేచోట ఉండటం వలన వారి బలం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ముఖ్యంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో బోధనేతర సిబ్బంది తమ చేతివాటంతో ఉన్నతాధికారులను సైతం ముప్పతిప్పలు పెడుతున్నట్లు సమాచారం.

వందల వేల సంఖ్యలో ఉన్నటువంటి సిబ్బంది గత మూడు సంవత్సరా లుగా ఒకే చోట పనిచేస్తూ విధులకు కూడా సరి గా హాజరుకాకుండా నెల నెల జీతాలు తీసుకుం టున్నట్లు సమాచారం. కొంతమంది శాశ్వత బోధనేతర సిబ్బంది ఉద్యోగులు తమ బదులు వేరే వాళ్లను పనిలో కుదుర్చుకొని విధులకు హాజరుక ాకుండా శాలరీలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తీగలాగితే డొంక కదిలినట్లు అన్నచందంగా ... ఎస్వి యూనివర్సిటీలో మూల మూలన అవినీతి రాజ్యమేలుతుంది. వర్సిటీలో దౌర్జన్యం, అక్రమాలు, బెదిరింపులు పెరిగిపోయాయి. వివిధ కళాశాలలోని ప్రిన్సిపాల్ ఆఫీసులలో కూడా బోధనేతర సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొంతమంది విధులకు కూడా సక్రమంగా హాజరు కాకున్నా అని తమ కాలం గడుపుతున్నారు. వర్సిటీ లో ఉన్నటువంటి ఐదు కళాశాలలో విద్యార్థుల సక్రమంగా కళాశాలకు వస్తున్నారా.... లేదా... కళాశాలలోని విభాగాల్లోని సిబ్బంది, బోధన, బోధనేతర సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా అనే పర్యవేక్షణ పూర్తి స్థాయిలో గత మూడు సంవత్సరాలుగా లోపించిందని వర్సిటీలో విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. పలు విద్యార్థి సంఘాల నేతలు కూడా వారి సిటీలోని పలు సమస్యలపై పలు సందర్భాల్లో వనతారకారులకు విన్నవించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విధులకు సక్రమంగా హాజరు కాని, సమయపాలన పాటించని బోధన, బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకొని వర్సిటీ పరిపాలనను గాడిలో పెట్టాలని విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు.

మొదటి పేజీతరువాయి....

# ప్రజాపాలనలో విప్లవాత్మక సంస్కరణలు

**చంద్రగిరి , మేజర్ న్యూస్**

ప్రజాపాలనలో విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్ కృషి చేశారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మీకు మంచి జరిగిందని భావిస్తేనే ఓటు వేయండని ప్రజల్ని ధైర్యంగా కోరే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పాకాల మండలం దామల చెరువు, పదిపట్ల బైలు, వల్లివేడు, రమణయ్య గారి పల్లి పంచాయతీలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జనసందోహంతో దద్దరెల్లింది. ముఖ్య అతిథిగా హాజరైన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ముందుగా బందార్ల పల్లి, దామల చెరువు, పేరసాని పల్లి, పదిపట్ల బైలు, వల్లివేడు, రమణయ్య గారి పల్లిలో జెండా ఆవిష్కరణలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జై మోహిత్ రెడ్డి నినాదాలతో హోరెత్తించారు. దివంగత మహానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. మా నమ్మకం నువ్వే జగనన్న శీర్షికన రూపొందించిన సంక్షేమ, అభి.వృద్ధి పథకాల బోర్డ్ ను ఆవిష్కరించారు.

**సంక్షేమ సారథి సీఎం జగన్...**

సంక్షేమ సారథిగా సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఆధరణ వెల్లువెత్తుతోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో హామీల్లో 99 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. సామాజిక న్యాయం వైఎస్సార్సీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించిన సందర్భాలను గుర్తు చేశారు. నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతి గ్రామం, ప్రతి ఇంట్లో, ప్రతి గడపలో సంక్షేమ అభివృద్ధి.. ఆర్థిక భరోసా కల్పించారని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ చారిత్రక విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు

. విద్యార్థి నుంచి రైతులు, మహిళలు, వృద్ధులు వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వారుండరన్నారు. దామల చెరువు – 1లో ప్రజలకు రూ.38.58 కోట్ల సంక్షేమ నిధులు, దామల చెరువు – 2 లో రూ.40.05 కోట్లు సంక్షేమ నిధులు అందజేసినట్లు వివరించారు. పదిపట్ల బైలు, వల్లివేడు, రమణయ్య గారి పల్లిలో కూడా రూ.4 కోట్లకు తక్కువ కాకుండా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే సంక్షేమ నిధులు కూడా ప్రతి ఇంటికి అందించినట్లు తెలియజేశారు.

అభివృద్ధిలో అగ్రభాగానరాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తీసుకున్నారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతకు బ్రాండ్ అంబాసిడర్ గా ఆయన నిలుస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి వారి గుండెల్లో గూడు కట్టుకున్నారని తెలిపారు. పండుగల సమయాలలో ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కానుకలు ఇవ్వడం ఆనవాయితీగా చేసుకున్నారు. తుడా పరిధిలో పాకాల మండలం చేర్చేందుకు, తద్వారా మండల అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. సిమెంట్ రోడ్లు, గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, జగనన్న సమావేశ మందిరం, పాల కేంద్ర భవనం, గ్రామ వేదికలు, మురుగునీటి కాలువలు, ఆర్వో వాటర్ ప్లాంటు లు, పాఠశాలల అభివృద్ధి, జగనన్న హౌసింగ్ తదితర నిర్మాణాలను ప్రతి పంచాయతీలో చేపట్టా మన్నారు. పంచాయతీలలో గడప గడపకు పర్యటించాను.. కుల, మత, వర్గాలకు అతీతంగా.. అర్హత మేరకు పథకాల పంపిణీ చేశామన్నారు. సీఎం జగన్ అడుగుజాడల్లో నడుస్తూ.. తండ్రికి తగ్గ తనయుడిగా మీకు సేవ చేసే అవకాశం కల్పిస్తారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన భోజన ఆతిథ్యాన్ని ఆస్వాదించారు. మోహిత్ రెడ్డి స్వయంగా ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## నమ్మకద్రోహానికి పదేళ్లు : ఆప్ నేత నగేష్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జ్ నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో నమ్మకద్రోహానికి పదేళ్లు ప్రత్యేక హోదా సాధన కోసం బాలాజీ కాలనీ కూడలి నుండి విద్యార్థులతో ర్యాలీగా విచ్చేసి ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కల్లూరు బాలసుబ్ర మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివాక చందు, విద్యార్థి విభాగం(.వై.యస్.యస్)రాష్ట్ర అధ్యక్షులు కందనూరు జగదీష్, తిరుపతి అసెంబ్లీ ఇంచార్జి బొంతల రాజేష్ రాయల్ విచ్చేసి ప్రసంగించారు. తిరుపతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నమో సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసి పదేళ్లు పూర్తయిందని ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్యాకేజీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నీల విజయ భాస్కర్, సుభాష్, సునీల్, అహ్మద్, అంజి, మద్దతు పలికారు

## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెదురుకుప్పం విద్యుత్ ఏఈ రామాంజనేయులు ను మంగళవారం పలువురు సన్మానించి సత్కరించారు. విద్యుత్ ఏఈ రామాంజనేయులు విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో ప్రతిభను ఆధారంగా చేసుకుని జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ అవార్డును అందజేశారు. దీంతో వెదురుకుప్పం మండలం వైసిపి మాజీ పార్టీ అధ్యక్షుడు పేట ధనుంజయ రెడ్డి ఏఈని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా శివారెడ్డి పలువురు నాయకులు ఏఈని కలిసి అభినందనలు తెలిపారు.

## విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎ.పి.ఇ.ఆర్.సి. ) 2024-2024 సంవత్సరమునకు గాను జనవరి 29, 30, 31 వతేదీలలో నిర్వహించబడుతున్న వీడియో సమావేశంలో కార్వేటినగరం నుండి పలువురు వినియోగదారులు 29-1-2024 న పుత్తూరు డివిజన్ కార్యాలయం లో పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సయ్యద్ పర్వేజ్ తమ అభిప్రాయం తెలుపుతూ " గత నాలుగు సంవత్సరములు గా కరెంట్ చార్జీలు పెంచ లేదని చెప్పడం అసమంజసం అంటూ ఎఫ్. పి. పి. సి. ఎ. (2021-12), ఎఫ్. పి. పి. సి. ఎ (2023- 11), ట్రూఅప్ చార్జీల పేరిట రకరకాల పేర్లతో కరెంట్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కేవలం 4 నాలుగు యూనిట్లు వినియోగించగా బిల్లు 434-00 నాలుగు వందల ముప్పది నాలుగు రూపాయలు రావడాన్ని వారి దృష్టికి తేవడం జరిగింది. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కొరకు కృషి చేయాలని, తక్కువ విద్యుత్ వాడకంతో వినియోగింప దగిన ఎల్. ఇ. డి బల్బులు, ఫాన్లు, ఇతర ఉపకరణాలు కరెంట్ ఆఫీసులలో కౌంటర్ పెట్టి విక్రయించాలని సూచించారు. కరోనా కారణంగా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరగగా ఇప్పుడు కరోనా ఇబ్బందులు లేవు కనుక బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగముగా జరిపితే వినియోగదారులు విరివిగా పాల్గొని స్వేచ్ఛగా తమ సూచనలు, అభిప్రాయములు తెలుపగలరని వెల్లడించారు. తారాసింగ్, తమీజుద్దీన్, లక్ష్మణ రాజు, కేశవ రాజు, సంపత్, కిషోర్ కుమార్ తదితరవినియోగదారులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌ను కలిసిన కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని ఆయన నివాసంలో నూతనంగా నియమితులైన నగరపాలక సంస్థ కమిషనర్ అతిథి సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా అతిధి సింగ్ ను భూమన కరుణాకర రెడ్డి అభినందించారు.



టీటీడీ ఛైర్మన్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న కమిషనర్

# అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి

### కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అదితి సింగ్





కమిషనర్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్** :ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం అదితి సింగ్ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా మీడియాతో కమిషనర్ మాట్లాడారు. విశాఖపట్నంలో ట్రైనీ కలెక్టర్‌గా, విజయవాడలో సబ్ కలెక్టర్‌గా పని చేసిన తనకు నగరపాలక సంస్థ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా వుందని, నగరభివృద్ధి విషయంలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కమిషనర్ గా భాద్యతలను స్వీకరించిన అధితి సింగ్ కు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ విభాగ అధిపతులు, సిబ్బంది, అర్బన్ తాహాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది పుష్ప గుచ్చాలను అందించి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అన్ని విభాగ అధిపతులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి దేశంలోనే ప్రత్యేక పేరుందని, విజయాలలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో కృషి చేద్దామని కోరారు.

**మేయర్ శిరీషను కలిసిన కమిషనర్ అదితి సింగ్**

నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన అదితి సింగ్ మంగళవారం నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషను పెద్దకాపు లేఅవుట్ ఆమె కార్యాలయంలో పుష్పగుచ్చాలను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష కమీషనర్‌కు అభినందనలు తెలిపారు.

## గోశాలకు పశుగ్రాసం విరాళం

### దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



పసుగ్రాసాన్ని అందచేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలకు తిరుపతి వాస్తవ్యులు కే రాజగోపాల్ వాళ్ల మిత్రు ద్వారా గోవులకు పశు గ్రాసం రెండు ట్రక్కులు సుమారు 21,000 శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంనకు విరాళంగా అందించారు. వారికి కుటుంబ సభ్యులుకి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులు ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ సురేష్ రెడ్డి, వెంకట రమణ ప్రముఖులు కళ్యాణ్ కృష్ణ, కార్తీక్ రెడ్డి, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ దేవత శ్రీ బంగారమ్మద

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగార మ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణలో జిల్లాను ఆదర్శంగా చేద్దాం

### శిక్షణ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ పిలుపు



మాట్లాడుతున్న డా.ఆర్.వి.కుమార్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్**:క్యాన్సర్ నివారణలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ పిలుపునిచ్చారు. శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ, శ్రీబాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి (శ్రీబయో) కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్విమ్స్ ఓ.పి.డి బ్లాక్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో "మిడ్ లెవెన్ హెల్త్ ప్రొవైడర్స్ కు శిక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ హాజరై ప్రసంగించారు. క్యాన్సర్ రోగులను తొలిదశలోనే గుర్తించడం వారికి చికిత్స అందించి ఆసుపత్రులకు తరలించే బాధ్యతలను మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రస్థుతం ఇస్తున్న శిక్షణతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటి హెల్త్ వర్కర్లు చిత్తశుధ్ధితో కృషి చేయాలని కోరారు. స్విమ్స్ శ్రీబాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి క్యాన్సర్ విభాగాలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. శ్రీబయో ప్రత్యేకాధికారి డా ఎం. జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4 నుండి పింక్ బస్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ శిభిరాలను ఏర్పాటు చేస్తూ అలాగే జిల్లాను క్యాన్సర్ రహిత జిల్లాగా చేసేందుకు నిర్వహిస్తున్న యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ లో శిక్షణా కార్యక్రమం ప్రపంచంలోనే మొట్ట మొదటిదిగా తిరుపతిలో నిర్వహించేందుకు సహకరిస్తున్న టిటిడికి, సీ ఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 30 యేళ్ళు పైబడిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి క్యాన్సర్ లక్షణాలు వున్న వారిని క్యాన్సర్ బారిన పడకుండా వారిని గుర్తించి చికిత్స అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిక్షణ పొందినవారు క్యాన్సర్ పై పోరాడే సైనికులుగా పనిచేసి క్యాన్సర్ నివారణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా డి.ఎం.హెచ్.ఓ డా శ్రీహరి మాట్లాడుతూ.. క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ లో శిక్షణకు జిల్లా నుండి మెడకల్ ఆఫీసర్లు 90 మంది, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు 440 మంది. ప్రోగ్రామ్ ఆఫీసర్స్-25 మంది. పాల్గొన్నట్లు చెప్పారు. క్యాన్సర్ నివారణలో జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీబాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి నోడల్ ఆఫీసర్ డా ప్రత్యూష, క్యాన్సర్ నిర్ధారణ నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యక్రమానికి విచ్చేసిన మెడికల్ ఆఫీసర్లు, సి.హెచ్.ఓ.ప్రోగ్రామ్ ఆఫీసర్లకు వివరించారు. అనంతరం సి.హెచ్.ఓ.ఎపి హెల్త్ ద్వారా శిక్షణకు హాజరైన వారికి ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజు, డా శ్రీనివాస్ డిపిఎంఓ. డా అరుణ సులోచన డి ల్యాటో, డా తేజస్విని డిఎస్ఓ, డా లావణ్య, కమ్యూనిటీ మెడిసిన్ సిబ్బంది, శ్రీబయో సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరా పథకం కింద రూ.3.51 కోట్లు పంపిణీ

### డిప్యూటీ సీఎం నారాయణస్వామి



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**డ్వాక్రా మహిళల అప్పులను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీరుస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కె. నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం పాలసముద్రం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 4వ విడత వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరై లబ్ధిదారులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళాభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్న ముఖ్యమంత్రి డ్వాక్రా మహిళలు రుణాల కింద బ్యాంకులకు చెల్లించిన అప్పులను తిరిగి వారి ఖాతాలకు 4 విడతలుగా చెల్లించడంజరిగిందన్నదన్నారుపాలసముద్రం మండలంలోని 432 ఎస్.హెచ్.జి గ్రూప్ లకు చెందిన 3,926 మంది స్వయం సహాయక సంఘ సభ్యుల రుణం మొత్తం రూ.14.03 కోట్లు కాగా గతంలో వై. యస్. ఆర్ ఆసరా ద్వారా మూడు విడతలలో రూ.10.53 కోట్లు చెల్లించగా 4వ విడత కింద మిగిలిన రూ.3.51 కోట్లు పంపిణీ చేయడం చేయడం ద్వారా డ్వాక్రా మహిళల రుణాలను పూర్తిగా తిరిగి చెల్లించినట్లు అవుతుందన్నారు. డ్వాక్రా రుణాలకు చెల్లించిన వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలకు తిరిగి చెల్లిస్తున్నదన్నారు. విద్య, వైద్య రంగాలలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతున్నదన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలను అందించి ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండలం తహశీల్దారు బాబు, ఎంపీడీఓ రామ్ నాథ్, ఏపీయం ఫరిధ్ మస్తాన్, జడ్పీటీసీ అన్బు, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు అత్యుత్తమ పురస్కారం

- ఎస్సై రమణారెడ్డికి పోలీసు సేవా పథకం
- రమణారెడ్డిని అభినందించిన జిల్లా ఎస్పీ



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్**:సాధారణంగా తమ విధి నిర్వహణలో ప్రతిభావంతమైన సేవ చేసిన పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకంను ప్రతి సంవత్సరం రెండు సార్లు గణతంత్ర దినోత్సవం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం-2024 సందర్భంగా రాష్ట్రపతి పోలీస్ సేవ పతకానికి ఏ ఆర్ఎస్ఐ రమణారెడ్డి ఎంపిక అయ్యారు. అయితే ఈ పథకాన్ని ఆయన రానున్న స్వాతంత్ర దినోత్సవం-2024 సందర్భంగా అందుకొనున్నారు. ఈయన 1983 లో కానిస్టేబుల్‌గా విధులు చేపట్టి గత 41 సంవత్సరాలుగా సుదీర్ఘమైన అనుభవంలో ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా అంకితభావం తో విధులు నిర్వహించారు. ఈయన 30-క్యాష్ రివార్డులు, 25-జిఎస్ఇలు, 3-ప్రశంశా పత్రాలను సాధించి, ప్రస్తుతం జిల్లా బాంబు డిస్పోజల్ టీంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం 2013 లో సేవా పతకం, 2019లో ఉత్తమ సేవా పతకాలు కైవసం చేసుకున్నారు. పోలీసు సేవా పథకం అందుకోనున్న ఎస్సై రమణారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇదే స్పూర్తితో భవిష్యతులో ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని సూచించారు.



## శ్రీ కాళహస్తీశ్వరుడు సేవలో లక్ష్మణ్ - బిజెపి నేత కోలా ఆనంద్ కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర వాయలిం గేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన డాక్టర్ కె లక్ష్మణ్ కి స్థానిక బిజెపి నాయకులుతో కలిసి స్వాగతం పలికి తద నంతరం స్వామి అమ్మవార్ల దర్శనం, తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసా ద్, నియోజకవర్గం కో కన్వీనర్ మేఘాగారం సుబ్ర హ్మణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, పట్టణ అధ్యక్షులు గరిక పాటి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణారెడ్డి, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, జిల్లా ఓబిసి మోర్చా బాల గురవయ్య యాదవ్, సీనియర్ నాయకులు ధర్మయ్య యాదవ్, అమర్నాథ్, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, సజ్జా హరీష్, యువమోర్చ అధ్యక్షులు థాని కొండ్ల భరత్ కుమార్, చందు రాయల్,శ్రీధర్, నాని, సాయి, కుమార్, చెంచు రెడ్డి, రాజా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి లక్షణాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

– హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని ఆదర్శ గ్రా మీణ ఆరోగ్య పరిశోధన విభాగం, గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం,శ్రీ వేంక టేశ్వర వైద్య కళాశాల, తిరు పతి, స్కూల్ ఆఫ్ నర్సింగ్ సంయుక్తంగా ప్రపంచ కుష్టు వ్యాధి దినంను పుర స్కరించుకుని ర్యాలీ, అవగా హనా సదస్సు నిర్వహిం చారు. ఆసుపత్రి నుంచి చంద్రగిరి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ ప్రపంచ కుష్టి వ్యాధి దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఈ వ్యాధి కి సంబంధించి సమాజం పట్ల మన బాధ్య తను తెలియజేశారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు,నిర్ధారణ చేయవలసిన మార్గాలు, చికిత్సా విధానం మరింత విపులంగా తెలియజేశారు. ఎస్‌వి‌ఆర్‌ఆర్‌జిహెచ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యా ర్థినులు ఒక చిన్న నాటిక ప్రదర్శన ద్వారా కుష్టు వ్యాధికి సంబంధించిన నిజాలు అపోహల గు రించి తెలిపారు. భారత దేశంలో ఉన్న కుష్టు వ్యాధి తీవ్రత గురించి, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన కుష్టువ్యాధి నిర్మూలన పద్ధతుల గురించి తెలియజేశారు. ఈ సదస్సు లో ఆర్‌హె చ్‌టిసి సిబ్బం కళ్యది, ఎమ్‌ఆర్‌హెచ్‌ఆర్‌యు సిబ్బంది, ఎస్‌వి‌ఆర్‌ఆర్‌జిహెచ్ నర్సింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## దళిత ద్రోహి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వైఎస్ఆర్‌పి నాయకులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంగళగిరిలో నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు సుమన్ ఆగ్రహించిన మండల నాయకులు ఆగ్రహించిన మండల నాయకులు పార్టీ ద్రోహి దళిత ద్రోహి ఆదిమూలం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నల గోపాల్ రెడ్డి గురునాథం గురవయ్య ప్రసాద్ పాల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు.



ఆదిమూలం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు కార్యకర్తలు

## గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు విడుదల చేయాలి

**– రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు సుబ్బరామయ్య డిమాండ్..**

తిరుపతి, మేజర్‌న్యూస్: గత మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయ తీలకు రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్య క్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర పంచాయ తీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలో సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం ముందు ఒకరోజు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా సుబ్బరామయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన 16 న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించా లని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని, ప్రభుత్వం నిధులు సమకూర్చలేకపోవడంతో గ్రామపంచాయతీలో ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారన్నారు. ఓట్లు వేసిన ప్రజలు వారిని తిడుతున్న ఏమి చేయలేకపోతున్నామని దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ మేనని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు పూర్తిగా దారి మళ్లించారన్నారు. గ్రామ పంచాయతీలలో గ్రామ వాలంటీర్లను గృహ సారధులను గ్రామ సచివాలయాలను కన్వీనర్లుగా కొత్తగా ప్రవేశపెట్టి సర్పంచ్ ల విధులు నిధులను పక్కదారి పట్టిం చారు అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని దీని వల్ల గ్రామాలలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి దాపురించిందన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన కోసం సర్పంచులను గ్రామ ప్రజలు ఎన్నుకుంటే కేవలం ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే మిగిలిపోయారు అన్నారు. గత గత రెండు సంవత్సరాలుగా రాజకీయాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు విధులను వెంటనే మంజూరు చేయాలని సింగంశెట్టి సుబ్బరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచుల సంఘం నేతలు, పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు పాల్గొన్నారు.



## కలంకారీ కార్మికులను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంటింటికీ ప్రచారం భాగంగా సోమవారం శ్రీకాళహస్తి మండలం, రాచగున్నెరి పంచాయతీ, కోళ్ల ఫారం, ఏర్పేడు మండలం ,మేర్లపాక పంచాయతీ, కొత్త కండ్రిగ, గ్రామాలలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు, ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో మౌలిక వసతులు అస్సలు లేవు, సిసి రోడ్డు కూడా వేయలేదని , స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత గారు ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, జనసైనికులు అశోక్, నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, సురేష్, రాజేష్, గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్ , జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ప్రచారంలో వినుత చంద్రబాబు

## మేయర్ శిరీషను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** మేయర్ డాక్టర్ శిరీషను మంగళవారం ఆమె కార్యాలయంలో నూతనంగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ అమరయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా అమరయ్యను మేయర్ శిరీష అభినందించారు.



## పుట్టగొడుగుల పెంపకంలో తక్కువ ఖర్చు.. ఎక్కువ ఆదాయం

**– రైతు శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పి.అరుణశ్రీ, ఎం.గురివి రెడ్డి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వ్యవసాయ సాగులో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పుట్టగొడుగుల పెంపకంతో సాధ్యమవుతుందని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, శాస్త్రవేత్తలు పి.అరుణశ్రీ ఎం. గురివి రెడ్డిలు సామిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతులకు ఆర్థిక సహాయంగా పుట్టగొడుగుల పెంపకం అనువైనద ని వ్యవసాయ శాఖ ఏడిఏ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చాలా మంది యువతీ యువకులు ప్రైవేటు ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇంటి దగ్గరే స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే మార్గాలను ఎంచుకుంటున్నారు. అలాంటి వ్యాపారంలో పుట్టగొడుగుల పెంపకం ఒకటి. దీనిని ఉపాధిగా మార్చుకున్నారు కొందరు. మనం తినే పుట్టగొడుగులు అనేవి కొన్ని శిలీంద్రాల ద్వారా ఉత్పత్తి చేయబడే పునరుత్పత్తి నిర్మాణాలు. పుట్టగొడుగులు పెంచడం అనేది మొక్కలు కంటే చాలా భిన్నంగా ఉంటుంది.. పుట్టగొడుగులు ప్రతిక్షేపణ నుండి పోషకాలను తీసుకుంటాయి. ఇంట్లో పుట్ట గొడుగులను పెంచడం సాధారణంగా అందరికీ ప్రాధాన్యతను సంతరించుకుంది. దీని వల్లన మనకు ఊహించదగిన ఫలితాలను అందిస్తుంది. అసలు ఇంట్లో పుట్టగొడుగులు ఎలా పెంచుతారు అనే సందేహం మన అందరిలో ఉంటుంది. ఈ పెంపకాన్ని చేపట్టి స్వయం ఉపాధి పొందుతున్నారు.పుట్టగొడుగులను శాఖాహారులు అమితంగా ఇష్టపడుతున్నారు. మాంసాహారంలో ఎన్ని పోషక విలువలు ఉంటాయో అంతకంటే అదనంగా ఈ పుట్టగొడుగుల్లో పోషకాలు ఉన్నాయని. పుట్టగొడుగుల లో ఉండే అమైనో ఆమ్లాలు మానవ ఎదుగుదలకు చాలా కీలకమైనవి. అన్ని వయసుల వారు ఎలాంటి పరిమితులు లేకుండా పుట్టగొడుగులను తినవచ్చు. పుట్టగొడుగులు, వాటి పోషణ కోసం, పూర్తిగా సేంద్రియ పదార్థాలపై ఆధారపడతాయి. అందుకే ఎక్కువ మంది దీనిని ఆదాయ వనరుగా ఎంచుకుంటున్నారు. పుట్టగొడుగుల పెంపకం ప్రస్తుతం లాభదాయకంగా ఉండటంతో మహిళలు కుటీర పరిశ్రమగా చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జమున, గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి రైతులు పాల్గొనడం జరిగింది.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు



తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

## ఎన్నికల్లో బూత్ ఇన్‌చార్జిలు పాత్ర చాలా కీలకమైంది

### - తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజవర్గం టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జులు సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికలలో క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు పాత్రను తెలియ పరుస్తూ ప్రజలతో ఏ విధంగా మమేకం కావాలి ఏ విధంగా ఓటర్ లిస్ట్ ఎంక్వయిరీ చేయాలి, భవిష్యత్తు గ్యారెంటీ ఏ విధంగా చేయాలి అని టెక్నికల్ అంశాలపై సమావేశంలో సూచనలు సలహాలను టిడిపి సోషల్ మీడియా నిపుణులు తెలిపారు, శ్రీకాళహస్తి రూరల్, పట్టణ, ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాలకు సంబంధించి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ట్రైనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీజీ ఆశయాలు సాధిద్దాం

### - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో గాంధీబొమ్మ వద్ద మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భక్తకన్నప్ప వర్తక వ్యాపార బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సాధువులకి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఈ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు. ప్రజలు ఆ మహానుభావుడిని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు. ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తిలో భక్త కన్నప్ప వర్తక వ్యాపార బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ ఆశయాలతో యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రసాద్ గౌడ్, కళ్యాణ్, బాల గౌడ్, బత్తయ్య, సిద్దులయ్య, పవన్, దేవేంద్ర, మధు, తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ వర్ధంతి కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు పెద్దపంజాణి బాలికల జట్టు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమ నేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ బాలికల విభాగంలో జరిగిన పోటీలలో జిల్లాస్థాయికి పెద్దపంజాణి మండలం కోగిలేరు పంచాయతీ జట్టు ఎంపికైనట్లు పలమనేరు ఎంపీడీఓ విద్యాసాగర్ తెలిపారు. సోమవారం పలమనేరు డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ బాలికల విభాగం పోటీలలో పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి జట్లు పాల్గొనగా పెద్దపంజాణి జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం జట్టు రెండవ బహుమతి గెలుపొందినట్లు తెలిపారు. బాలుర క్రికెట్ లీగ్ పోటీలు పూర్తయ్యాయని మంగళవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే గెలుపొందిన జట్లకు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో పీడీలు సురేష్, నూరుద్దీన్, అజీమ్, షమీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు తీర్పు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

### - ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ
### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన రింగ్ రోడ్డు కేసుల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలిందని గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చంపపెట్టు అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పు అని సుప్రీం కోర్టులో తీర్పుతో వెల్లడైందని తెలిపారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఇప్పటికైనా జగన్ రెడ్డి వైసీపీ నాయకులు సిగ్గుపడాలి అన్నారు. ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు సభలకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు ఎలా ఉంది అని తెలుగుదేశం పార్టీకి 6 కోట్ల ప్రజలే స్టార్ కంపైనర్లు అని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో మహిళలపై




నేరాలు 43% పెరిగాయి దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో ఉంది నేరాలలో వరకట్న వేధింపులు అత్యాచారాలు ఆత్మహత్య లైంగిక వేధింపులే ముఖ్యంగా ఉన్నాయి అన్నారు.జగన్ రెడ్డి అన్నా క్యాంటీన్లను మూసేశాడు ప్రభుత్వ పథకాలను కూడా మూసేశాడు అని తెలిపారు. గ్రాడ్యుయేట్ నిరుద్యోగ డేటాలో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉన్నది జగన్ రెడ్డి తన ఓటమిని ఒప్పుకున్నాడు కాబట్టి ఒకప్పుడు వై నాట్ 175 అనే వ్యక్తి ఇటీవల ఇండియా టుడే ఇంటర్వ్యూలో తన పార్టీ తాను ఓడిపోయిన తప్పులేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ బాషా, మాజీ షాది ఖానా కమిటీ అధ్యక్షులు ఆన్సర్ బాషా, మురళి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన చిత్తూరు యువకుడికి సన్మానం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల క్రికెట్ పోటీలలో సత్తా చాటిన చిత్తూరు కుర్రోడు దివ్యాంగుల ఇంటర్నేషనల్ టి20 క్రికెట్ సిరీస్ లో నేపాల్ దేశంపై భారత్ ఘన విజయం సాధించి ఈ జుటులో ఎస్ఆర్ పురం యువకుడు కీలకంగా వ్యవహరించచన కొత్తపల్లి గణేష్‌కు తాను అభ్యసించిన ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థికి ప్రధానోపాధ్యాయురాలు శాంతి ,ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఆర్ పురం తహాశీల్దార్ బెన్నురాజు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ విజయబాబు దివ్యాంగుల ఇంటర్నేషనల్ క్రికెట్ క్రీడాకారుడు గణేష్ ను పుష్పగుచ్చమిచ్చి ఘనంగా శాలువ కప్పి సత్కారం చేశారు. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో జరిగిన దివ్యాంగుల ఇంటర్నేషనల్ టి20 క్రికెట్ సీరిస్ నేపాల్ దేశానికి ఇండియాకి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 128 పరుగులు చేసింది. 169 పరుగులు లక్ష్యంగా బరిలోకి దిగిన ఇండియా 16 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి ఇండియా ఘన విజయం సాధించింది. ఇండియా ఘన విజయం సాధించడంతో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ ఆర్ పురం మండలం తయ్యూరు గ్రామపంచాయతీ 50 బసవి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇండియా తరఫున గణేష్ మొట్టమొదటిసారిగా దివ్యాంగుల ఇంటర్నేషనల్ క్రికెట్ ఆడిన సందర్భంగా బాల్యంలో చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థి అయిన క్రీడాకారునికి ఆత్మీయ సన్మానం మండల రెవెన్యూ అధికారి సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ బెనురాజు మాట్లాడుతూ ఐఏఎస్ చదువుకుంటూ దివ్యాంగుల ఇంటర్నేషనల్ క్రికెట్‌లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న, దివ్యాంగుల ఇంటర్నేషనల్ క్రీడాకారుడు గణేష్ ని ఆదర్శంగా తీసుకుని అతనికి ఉన్న అంగవైకల్యాన్ని సైతం ఎదిరించి ఏదో సాధించాలన్న తపనతో గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ జిల్లా రాష్ట్ర ఇంటర్నేషనల్ స్థాయిలో క్రికెట్లో తమ ప్రతిభను సాటి భారతదేశానికి గుర్తింపు తెచ్చాడు. తాను చదువుకున్న పాఠశాల పేరు ప్రతిష్టను నిలబెట్టాడు ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి మరెన్నో అవార్డులు రివార్డులు తీసుకోవాలని అన్నారు ప్రతి విద్యార్థి ఈ క్రీడాకారుల్ని ఆదర్శంగా తీసుకొని వారు ఎన్నుకున్న గమ్యాన్ని చేరుకొని తల్లిదండ్రులకు వారు చదువుకున్న పాఠశాలకు దేశం గర్వపడేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయబాబు రెడ్డప్ప నాయుడు, మహమ్మద్ సాకేత్ ప్రభాకర్ రెడ్డి షణ్ముగం, ధనంజయ, శిండి ప్రసాద్, రమేషా, గాయత్రి, హేమలత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల సేవే పరమావధి

### - ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. సుబ్బరాజు

**తిరుపతి కార్పొరేషన్‌ఆ మేజర్‌న్యూస్:** నియోగదారుల సేవే పరమావధిగా భావించిన మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు పిలుపునిచ్చారు. ఎపిఎస్పి డిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. నేటి యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కుల,మత బేధాలను విడనాడి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించడం ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భారత



దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాల్లో కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, వై. లక్ష్మీనరసయ్య, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞానీ, జాయింట్ సెక్రటరీ ఎ.రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, రామచంద్రరావు, చంద్రశేఖర్ రావు, గోపాల కృష్ణ, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా యూనివర్సిటీలో మహాత్మా గాంధీ వర్ధంతి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్యడి భారతి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి భారతి మట్లాడుతూ దేశ స్వాతంత్ర సమపార్జనలో గాంధీజీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. మహాత్మా అంటే గొప్ప ఆత్మ కలిగిన వ్యక్తి అని, సత్యము అహింసా ఆయన నమ్మే సిద్ధాంతాలు ఇంకా సమాజంలో మనమందరం పాటిస్తున్నామని చెప్పారు. ఉప్పు సత్యాగ్రహము, సహాయ నిరాకరణ ఆయన జరిపిన ఉద్యమాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్ రజని, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. అంతకుముందు యూనివర్సిటీలో 2నిమిషాల పాటు మౌనం పాటించి ఆయనకు నివాళులర్పించారు.





## మృతుడి కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఎస్ పేటకు చెందిన సంపత్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు టిడిపి తరఫున రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు. సంపత్ మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ యూనిట్ ఇంచార్జ్ వేణుగోపాల్ పేర్కొన్నారు.

## వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీగా దూది మునేంద్ర



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామిని సన్మానిస్తున్న వైకాపా జిల్లా జాయింట్ సెక్రెటరీ దూది మునీంద్ర

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దూది మునేంద్ర ఎంపికైనట్టు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దూది మునేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో కాపు కులస్తులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిని తనకు ఇవ్వడం ఆనందదాయకమని పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేస్తూ అదిష్టానం ఆదేశాల మేరకు ఎల్లవేళలా పార్టీ కోసం సేవలందిస్తానని తెలిపారు. అలాగే వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీగా పదవి కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మేజర్ పంచాయతీ అయినా కెనుమాకులపల్లి పంచాయితీకి చెందిన వెంకటెపల్లి బోయినపల్లి సిద్దావూరు ఎద్దులపల్లి గడ్డురు ఆరిముత్తనపల్లి శాంతిపురం బడుమాకులపల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ సతీమణి దుర్గకు ఆ పంచాయతీకి చెందిన వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గౌని వారి నాదముని గ్రామస్తులు సాదర స్వాగతం తెలిపారు. ఆమె ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలోని మహిళలకు పసుపు కుంకుమ, చీరను అందించారు, కుప్పం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నారని రాబోవు ఎన్నికలలో నా భర్త భరత్ ను మీ యొక్క కుటుంబంలో ఒక సభ్యుడిగా భావించి మీ అందరి ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి సర్పంచ్ ఏవి జయరాం ఎంపీటీసీ రాజప్ప ఆ పంచాయతీకి చెందిన పలువురు నేతలు మురళీమోహన్ రెడ్డి జగదీష్, బాషా, చంద్ర, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అందరికీ విద్యా విధానం అమలు కావాలి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నూతన విద్యా విధానం వల్ల విద్యార్థుల్లో అసమానతలు పెరుగుతున్నాయి అని, ఉన్నత విద్యాలో విద్యార్థుల చేరికలు క్రమంగా తగ్గుతున్నాయిఅని అందరికీ విద్య విధానం అమలు కావాలని ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను తెలిపారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్వీయూలో “నూ తన విద్యా విధానం, ఎన్ఈఈటీను రద్దు చేయాలనే అంశం పై సెమినార్ నిర్వహించారు. కొంత మందికే విద్యా అందే విధంగా ఎన్ ఈ పి 2020 ఉందని అందుకే జాతీయ వ్యా ప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎంఈపికు వ్యతిరేకంగా పోరాడుతున్నామన్నారు. ఈ సమావేశంకు ముఖ్య అతిధులు గా ఆల్ ఇండియా అధ్యక్షులు సాను, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ లు హాజర య్యారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెమినార్‌లో రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు చేసి విద్యా వ్యవస్థ ను భ్రష్టు పట్టించి ప్రభుత్వ పాఠశాల లను ముసివేసే కుట్ర చేస్తుంది అని మండి పడ్డారు. మాజీ నాయకులు మాధవ్ కృష్ణ మాట్లాడుతూ విద్యా రోజు రోజుకు ఖరీదు అవుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా దూరం అవుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భగత్ రవి మాట్లాడు నూతన విద్యా విధానం రద్దు చేయాలనీ ఢిల్లీ లో జనవరి 12 న పెద్ద ఎత్తున నిరసన చేపట్టామని, ఫిబ్రవరి 1 తేదీన చెన్నైలో భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాది మది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, హరిత, తేజ, యూనివర్సిటీ అధ్యక్షులు నరేంద్ర, నాయకులు శివ, పవన్, వీరేష్, హార్సత్ పాల్గొన్నారు.



## డాక్టర్ బషీర్ సతీమణికి ఘన సన్మానం

రేణిగుంట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పేదల డాక్టర్‌గా గుర్తింపు తెచ్చుకొని కరోనా సమయంలో ఎంతోమందికి వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బషీర్. కోవిడ్ సమయంలో వైద్యం అందిస్తూ మరణించిన డాక్టర్ల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ బషీర్ సతీమణి దిల్షాద్ బేగం,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన సతీమణికి దుసాలువతో సత్కరించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జనార్ధన్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, సర్పంచ్ నగేషం, మండల కోఆప్షన్ మెంబర్ హసన్ సాహెబ్ పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బషీర్ కరోనా మహమ్మారి బారినపడి మరణించడం దురదృష్టకరమన్నారు. కరోనా సమయంలో వైద్యం అందిస్తూ దేశవ్యాప్తంగా 2000 మంది రాష్ట్రవ్యాప్తంగా 130 మంది జిల్లా వ్యాప్తంగా 12 మంది డాక్టర్లు మరణించారని అన్నారు. రేణిగుంటలో ప్రజా వైద్యశాల పేరుతో ప్రజలకు వైద్యం అందించే గొప్ప డాక్టర్ను కోల్పోయామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థింస్తు పేద ప్రజలకూ అయన చేసిన వైద్యాన్ని గుర్తు చేసుకున్నారు.



## “జగన్ ఎన్ని కుట్రలు చేసినా జనమంతా బాబు వెంటే”

**కుప్పం, మేజర్‌న్యూస్:** జగన్‌రెడ్డి చంద్రబాబుపై ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా బాబు వెంటే ఉన్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిలు రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది అన్నారు. అధికారం ఉందని జగన్ రెడ్డి అండ్ కో పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు.



ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

## 50 లీటర్ల నాటసారా స్వాధీనం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల, రాసనపల్లి గ్రామంలో సుమారు 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ రాసన్నపల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో తఖీకి నిర్వహించారు. తనఖీ భాగంగా సుమారు 50 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాసనపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాణి కుమారుడు విజయ్, అజయ్, పోలీసు నిఘాను గుర్తించి నాటు సారాను అక్కడే వదిలేసి పారిపోయినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే నిందితులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



స్వాధీనం చేసుకున్న సారాతో పోలీస్ సిబ్బంది

# మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండల అభివృద్ధికి సర్పంచులు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రతి ఒక్కరు ముందుండాలని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతి సమస్యను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. చంద్రగిరి మండలం లో ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వేసవికాలం రానున్నడంతో తాగునీటి సమస్య రాకుండా ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన హెచ్చరిం చారు. ఏ గ్రామంలోనైనా తాగినీటి సమస్య వస్తే సహిం చేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు. వివిధ శాఖలలో మండల స్థాయిలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. పనులు పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తే సహిం చేది లేదని, ఎన్నికల సమీపిస్తుండడంతో పనులు పూర్తి చేస్తే బిల్లులు త్వరగా మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం వివిధ శాఖల గురించి, వారి పనితనం గురించి, శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అంగన్వాడి వర్కర్లు సమ్మె చేశారని, సమ్మెలో పాల్గొన్న కొంతమంది అంగన్వాడి వర్కర్లు సీఎం జగన్మోహన్ రెడ్డిని నానా భూతులు మాట్లాడారని, వీరిపై చర్యలు తీసుకొవాలని ఐసీడీఎస్ అధికారులను ఎంపీటీసీ సభ్యులు బోస్ చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అగరాల భాస్కర్ రెడ్డి విద్యుత్ అధికారులను కొరారు. ట్రాన్స్ పార్మర్లు కాలిపోతున్నాయని, వాటి మరమత్తులు చేయాలని తెలిపారు. అనంతరం సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ తొండవాడలో ఎన్నారై మోహన్ మల్లం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు జరుగుతున్నాయని, వాటిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎంపీటీసీలు బోస్ చంద్రారెడ్డి, దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజయ్య, సులోచన, అశ్విని ప్రవీణ్ కుమార్, వెంకటరత్నం, సుజాత, విమల, సర్పంచులు అగరాల భాస్కర్ రెడ్డి, ఫాజిల్లా, రేవతి, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య,ధర్మారెడ్డి, ఎంపీడీవో భాలాజీనాయక్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# యథేచ్ఛగా కలప అక్రమ రవాణా!

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో కలప అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది.చెట్లను పెంచండి అంటూ ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏమిటి లాభం.అధికారులు మామూళ్ళ మత్తులో పడి విలువైన వృక్ష సంపదను నశింపచేస్తున్నారు.అక్రమార్కులతో చేతులు కలిపి వృక్షసంపదను ప్రక్కదారి పట్టిస్తున్నారు.ఇది ఏమని సామాన్యులు ప్రశ్నిస్తే రాజకీయ అండదండలు ప్రదర్శిస్తున్నారు.అన్నింటికి రాజకీయం పులుపుచున్నారని పలువిమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కావున సంబందిత అధికారులు వెంటనే ఇటువంటి వాటి పైన ఖఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# కుప్పం వార్డు బాట కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు "మర్రిమానువీధి"నందు ఎమ్మెల్సి భరత్ వార్డు బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు.వార్డులోని ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్సి భరత్ సమస్యను స్పందించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇవ్వాలని స్థానిక ప్రజలను ఆయన కోరారు.

# ఆలస్యమైనా ఖచ్చితంగా నిజమే గెలుస్తుంది

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు పై ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా బాబు వెంటే ఉన్నారని సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది అన్నారు. అధికారం ఉందని జగన్ రెడ్డి అండ్ కో పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైనా జగన్ రెడ్డి వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత చర్యల కారణంగా వైసిపి పై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నరన్నారు. పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను పావులుగా వాడుకుంటున్నారని, పార్టీ మీద వైసిపి నాయకుల మీద వ్యతిరేకత



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్

ఉందనే కారణంతో వారిని ఒక సీటు నుంచి మరో సీటుకు మార్చుతున్నారన్నారు. ముఖ్యమంత్రి తనపైన యున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ఈ తతంగం చేస్తున్నారు. తనకు కేటాయించిన తిరుపతి పార్లమెంటు సీటును సత్యవేడు ప్రస్తుత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరస్కరించడం, జగన్ రెడ్డి మీద వ్యతిరేకతతో నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, కృష్ణాజిల్లా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ లు వైకాపాను వీడటం అని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారన్నారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ ఖచ్చితంగా నిజం గెలుస్తుందని ఇప్పటికైనా జగన్ రెడ్డి ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ నుండి టీడీపీలోకి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో చెక్కునత్తం పంచాయతీ, కనమపచ్చరపల్లికి చెందిన వైసీపీ నాయకులు,కుట్టియప్పన్,అన్బు టీడీపీ లోకి చేరారు. వారిని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ కుమార్, డాక్టర్ వెంకటేష్, చెక్కునత్తం మణి, తిమ్మప్ప, మునిరత్నం, బీరప్ప, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ ఎంపీ మాలోత్ కవిత, తిరుపతి నూతన మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, ఎంపీ బెల్లాన్ని చంద్రశేఖర్, ఎంపీ సింగరి సంజీవ్ కుమార్, ప్రభుత్వ విప్పు కోరమట్ల శ్రీనివాసులు లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

**శ్రీవారి సేవలో తమిళనాడు ప్రతిపక్ష నేత ఎడపాటి కే పళనిస్వామి**

తిరుమల శ్రీవారిని తమిళనాడు ప్రతిపక్ష నేత ఎడపాటి కే పళని స్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం అష్టదళ పాదపద్మారాధన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**శ్రీవారిని దర్శించుకున్న బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్**

బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకొని మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మం పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. సనాతన ధర్మ వ్యాప్తి కోసం మరింత కృషి చేయాలని కోరారు. ఈ ఏడాది జనవరి 22 సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. 500ఏళ్ల నాటి కల రామమందిర నిర్మాణం జరిగిందని, 22వ తేది రామ మందిరాన్ని ప్రారంభించడం శుభదాయకమన్నారు. సనాతన ధర్మాన్ని వినాశనం చేయడానికి పూనుకున్న వారే నాశనం అయ్యారని ఇందుకు చరిత్రే నిదర్శనమన్నారు. అలాగే తిరుమల శ్రీవారిని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణలో షర్మిల ఇంపాక్ట్ ఏమీ కనపరచలేదని తెలిపారు.ఇక్కడ వైసీపీకి ఎదురుగాలి విస్తున్న నేపథ్యంలో షర్మిల ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. వైసీపీకి ప్రతికూలంగా టీడీపీకి లబ్ధి చేకూరే అవకాశం కనిపిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ కొంత బలోపేతం అయినప్పటికీ ఇక్కడ ఎమ్మెల్యే సీటు గెలిచే అవకాశం కనపడలేదని జోష్యం చెప్పారు.











## కలెక్టర్‌ను కలిసిన కమిషనర్ అదితిసింగ్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** జిల్లా నూతన కలెక్టర్ లక్ష్మీషను మంగళవారం కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్ఛం అందించి కలశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఆమె అభినందనలు తెలిపారు.

## అట్టహాసంగా జంతు సంక్షేమ పక్షోత్సవాలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలంలో జంతు సంక్షేమ పక్షోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జంతు సంక్షేమంపై దోర్నగం బాల రంగంపేట, చంద్రగిరి పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు జంతువులను ప్రేమించాలని, జంతువులను సంరక్షించేందుకు సహకరించాలన్నారు. జంతు సంరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నదే ఉద్దేశమన్నారు. జంతు హత్యలు చేయకుండా, ప్రజలు చనిపోయిన జంతువులను సైతం పూర్తి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు భోస్ చంద్రారెడ్డి, ఎంపీడీవో బాలాజీ నాయక్, చంద్రగిరి ఎంఈఓ బాబు, ఏడీ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ వంశీ, సహాయ సంచారకులు రవికుమార్, ఉమా ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## అవ్వారు సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అవ్వారు సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఆర్వీఎస్. సత్యనారాయణ పర్యవేక్షణలో " పర్ఫామెన్స్ ఎన్హాన్స్మెంట్ టెక్నిక్స్ ఫర్ డబుల్ బ్యాలెన్స్ డౌన్ కన్వర్షన్ మిక్సర్ ఏ క్రిటికల్ స్టడీ " అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు వివరించారు. సుబ్రహ్మణ్యం పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. అవ్వారు సుబ్రహ్మణ్యం కు డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## మచ్చలేని నాయకుడు పెద్ద రెడ్డిని విమర్శించడం మానుకోవాలి



**బంగారుపాలెం మేజర్ న్యూస్ న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలో మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే ఇన్చార్జి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు మిథున్ రెడ్డిని విమర్శించడం పద్ధతి కాదని అన్నారు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి ప్రతి నిత్యం ప్రజల కోసం సేవ చేస్తున్నారని సత్యవేడులో ఆదిమూలం గెలవడని సర్వేలు తేల్చడంతో తిరుపతి ఎంపీ సీటు ఇచ్చారని అటువంటి మచ్చలేని నాయకుడు పెద్ద రెడ్డిని విమర్శించడం పద్ధతి కాదని పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి ఆదిమూలం క్షమాపణ చెప్పాలని కోరారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో కుమ్మక్కై పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించడం పద్ధతి కాదని అన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి ఎంపీపీ అమరావతి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి. జడ్పిటిసి . సోమశేఖర్. చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి. చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు చిత్తూరు జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మహేంద్రా స్టూడెంట్ విభాగ అధ్యక్షులు శైలేష్ రఘు శేఖర్ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా కంచం రెడ్డెప్ప



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా రొంపిచెర్ల మండలానికి చెందిన కంచం రెడ్డెప్ప ని నియమిస్తూ వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కే. ఆర్. జే. భరత్ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ పుంగనూరు నియోజకవర్గం యువజన విభాగం ను ఏర్పాటు చేశారు. అందులో రొంపిచెర్ల మండలానికి చెందిన కంచం రెడ్డెప్ప కి అవకాశం కల్పించారు. వైఎస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి చురుకుగా పని చేసినందుకు తన సేవలను గుర్తించి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ అవకాశం కల్పించారని అన్నారు. తన నియామకానికి, ఈ పదవి అందజేయడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి , వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్.జే.భరత్ కి రుణపడి వుంటానని అన్నారు. తన పై నమ్మకం వుంచి పదవి ఇచ్చినందుకు వైఎస్సార్సీపీ నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# బంగారుపాళ్యంలో ఆశ్ర చెక్కులు పంపిణీ



**బంగారుపాళ్యం. మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన సమావేశం లో ఎంపీపీ అమరావతి అధ్యక్షతన జగనన్న ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జి వైకాపా అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అమలు చేస్తున్నారని ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆసరా అక్క చెల్లెమ్మలకు మండలం లోని 1502 డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపులకు 17 కోట్ల 15 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి, జయకుమార్, జడ్పిటిసి సోమశేఖర్, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఎంపీడీవో హరిప్రసాద్ , వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి చిత్తూరు జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మహేంద్ర. పాలచ్చిరెడ్డి రఘు శేఖర్, ఎంపీటీసీ హేమచంద్ర, ఉష సర్పంచ్ వాణి ప్రియ ఉమాదేవి కృష్ణమూర్తి, ఏపీఎం. సోసిల్ మీడియా రెడ్డప్ప. స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు శైలేష్ మీరాబాయి, ఏపీఓ కిరణ్ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, అధికారులు వైసిపి మండల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధులను దారి మళ్ళించడం దారుణం

### సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కోక ప్రకాష్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం దారుణం అని సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు తెలిపారు. మంగళవారం జిల్లా



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సర్పంచ్ల సంఘం నాయకులు.

కలెక్టరేట్ వద్ద ఈ మేరకు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కోక ప్రకాష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్ళించడంతో ఉత్సవ విగ్రహాల్లా సర్పంచులు మిగిలిపోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల హక్కులను హరిస్తోందన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న మరమ్మతుల కోసం కూడా నిధులు లేకుండా అల్లాడే పరిస్థితి నెలకొందన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత, బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేదని తెలిపారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సర్పంచుల హక్కులను పూర్తిగా హరించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని సర్పంచులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమానికి టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కటారి హేమలత, గీర్వాణి చంద్రప్రకాష్, సి ఆర్ రాజన్ మద్దతు తెలిపారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తారు

### : ఎంపీపీ లతా బాలాజీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తా మని ఎంపిపి లతా బాలాజీ అన్నారు. కార్వేటి నగరం మండల పరి షత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులు కావాల్సిన ఎరువులు విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూ శాఖ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తాం ఉందని ఏఈ గిరీష తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ నిధులు, గడపగడపకు సంబంధించిన నిధులు సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. జగనన్న గృహకల్పన కింద1350 ఇండ్లు మంజూరు అయిందని, 890 ఇండ్లు పూర్తయింది అన్నారు, కమ్యూ నిటీ హెల్త్ సెంటర్లో పాము కాటుకు కుక్క కాటుకు మందులు, కాన్పు లు చేయడం జరుగుతుందన్నారు.. నాడు నేడు కింద రెండో విడత 36 పాఠశాలలో మంజూర అయిందని, పిల్లలు కావాల్సిన మౌలిక వసతులు అన్ని పనులు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## బహిరంగ వేలం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు బహిరంగ వాహన వేలం నిర్వహించారు. వేలం ద్వారా ప్రభుత్వానికి 44 వేల రూపాయలు ఆదాయం చేకూరిందని ఎస్సై రామ్మోహన్ తెలిపారు కర్ణాటక మద్యం ద్వారా పట్టుబడిన హోండా సిటీ ద్విచక్ర వాహనం ఎస్సిబి రవికుమార్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాట ద్వారా 44000 ఆదాయం చేకూరిందని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.



## నామ మాత్రమే సర్వసభ్య సమావేశం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం, మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ పద్మ ప్రియ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమం జరిగిన విధానం నామ మాత్రంగా, కార్యక్రమాన్ని జరపాలి అన్నట్టుగా జరిపించారు. అధి కారులు వారి వారి శాఖలో సంబంధించిన విషయాలను కొన్ని తెలి యపరిచారు. విద్యుత్ శాఖ సంబంధించిన కొన్ని సమస్యలను అధి కారులు దృష్టికి తీసుకెళ్లారు. వెలుగుకు సంబంధించిన అధికారులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో పులివెల్లం సర్పంచ్ బాలకృష్ణ, కారిపాకం సర్పంచ్ ఆనంద్ చేపట్టిన పనులకు బిల్లులు ఆలస్యం కావ డంపై ఆగ్రహించారు. ఆర్ అండ్ బి అధికారులు హాజరు కాకపో వడంతో రోడ్లు ఆక్రమణలు గురించి ఎవరితో చెప్పాలి అని అన్నారు. వ్యవసాయం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఇప్పటివరకూ రబి పంటల సాగు వివరాలు ను 8335 ఎకరాల్లో విస్తీర్ణం ఈ పంట నందు నమోదు చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా మిగిలిన రైతులు గ్రామాల్లో ని రైతుభరోసా కేంద్ర సిబ్బంది వద్ద నమోదు చేసుకోవలెను, ఈవిధంగా నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వమే భీమా ప్రీమియం చెల్లిస్తుంది. ఈ పంట కాలానికి ఇప్పటివరకూ 630.0 మెట్రిక్ టన్నుల ఎరువుల ను రైతు భరోసా కేంద్రాలు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అమర వైద్యులకు ఘన నివాళి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** కోవిడ్ వ్యాధిని ఎదుర్కొని వారి ప్రాణాలను పణంగా పెట్టి రోగులకు సేవలు అందించి మృతి చెందిన అమర వైద్యులకు ఘన నివాళులు అర్పించారు. అమర వైద్యుల దినోత్సవాన్ని తిరుపతి ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ ఎ వైద్యుల సమావేశ మందిరంలో డాక్టర్ టి జనార్దన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈరోజు దేశవ్యాప్తంగా అమర వైద్యుల దినోత్సవం లో జరుపుకున్నాము భారతదేశ స్వాతంత్రంలో అమరులైన మరియు దేశ రక్షణ సమగ్రత కొరకు అసువులు బాసిన జవానులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని గాంధీ వర్ధంతి అయిన జనవరి 30 తేదీన జరుపుకుంటాము. అదేవిధంగా తెలియని శత్రువు అయిన కోవిడ్ వ్యాధిని ఎదుర్కొని వారి ప్రాణాలను పణంగా పెట్టి రోగులకు సేవ చేసి మరణించిన వైద్యుల కోసం ఈరోజు అమర వైద్యుల దినోత్సవాన్ని తిరుపతి ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ నందలి వైద్యుల సమావేశ మందిరం నందు డాక్టర్ టి జనార్దన్ అధ్యక్షత నిర్వహించాము. కోవిడ్ మహమ్మారితో దేశవ్యాప్తంగా 2000 పైగా రాష్ట్రంలో 122కు పైగా తిరుపతిలో 11 మందికి పైక వైద్యులు మరణి ంచారు. ఇందులో తిరుపతి నుంచి అమరులైన డాక్టర్ పి వి చంద్రశేఖర్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, డాక్టర్ బీవీ రాజారావు, డాక్టర్ సంజీవయ్య ,డాక్టర్ షబ్బీర్, డాక్టర్ దుర్వాసరావు, డాక్టర్ టీజీ గోపాలకృష్ణ, డాక్టర్ విజయకుమారి మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, జాతీయ ఉధ్యక్షుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఎస్వీఆర్ఆర్ సూపర్నెంట్ డాక్టర్ రవి ప్రభు, డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీహరి, మెటర్నరీ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ జి పార్థసారథి రెడ్డి, అడిష నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ అరుణ సులోచన, డిప్యూటీ సూపర్నెంట్ డాక్టర్ రాధా తిరుపతి శాఖ ఐ ఎం ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ హ రి కృష్ణ, కార్యదర్శి డాక్టర్ వెంకటరమణ, కో శాధికారి డాక్టర్ కృష్ణ కాంత్ శాలువా, మెమెుం ఓటోతో సత్కరించారు. ఐ ఎం ఎ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ కోవిడ్ సమ యంలో జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన 6 మంది కమిటీలో ఉండి, ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాల కొరకు, మగ్గులు, డస్ట్ బిన్ నుండి కంప్యూటర్స్, డ్రగ్స్, స్టాఫ్ రిక్వైర్మెంట్ వరకు ఆర్టిపిసిఆర్ సెంటర్లు ఏర్పాటు కోవిడ్ కేర్ సెంటర్లు ఏర్పాటు కోసం పనిచేసి కోవిడ్ వచ్చినా కూడా రుయా అడ్మిషన్ తరువాత కూడా ప్రాణాల కోసం భయపడ కుండా విధులు నిర్వహించామని చెప్పారు. రోగులకు వైద్యులకు మధ్య అనుసంధానంగా ఉండి తిరుపతి, రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా కోవిడ్ కొరకు సేవ చేసిన వైద్యులు గా గుర్తింపు పొందాము అని తెలి పారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంతగా ప్రాణాలు లెక్క చేయక పనిచేసిన వైద్యులకు పద్మశ్రీ అవార్డుల కొరకు ఐఎంఏ ప్రభు త్వానికి సిఫార్సులు చేయాలని ,వైద్యులు ఎల్లప్పు డూ కూడా సమాజం కోసం పనిచేస్తారని, దీనిలో నర్సింగ్ సిబ్బంది పారామెడికల్ సిబ్బంది సేవలను మరవలేము అని తెలిపారు.ఎస్వీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వారు చేసిన త్యాగాన్ని గుర్తించుకుంటాము అని అదేవిధంగా వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ వి ఆర్ ఆర్ సూపర్నెంట్ డాక్టర్ రవి ప్రభు పాట ద్వారా వారి సేవలను కొనియాడారు.వైద్యుల సేవలను ప్రజలు గుర్తించాలని ప్రతి వైద్యుడు రోగికి సేవ చేసేందుకు పని చేస్తారని తెలిపారు.డి ఎం హెచ్ వో డాక్టర్ యు శ్రీహరి మాట్లాడుతూ రెండవ సారి కోవిడ్ వచ్చినప్పుడు విపరీతంగా పోసిటివ్ కేసులు వచ్చిన ఎస్ వి ఆర్ ఆర్, స్విమ్స్ ఆయుర్వేద హాస్పిటల్ పద్మావతి నిలియం, కోవిడ్ కేర్ సెంటర్లను సిద్ధం చేసి వైద్యం అందించడమే కాకుండా, రోగులుకు రెండు నుండి మూడు డోసులు వ్యాక్సిన్లు కూడా అందించాము అని తెలిపారు. డాక్టర్ అరుణ సులోచన అడిషనల్ ది ఎం హెచ్ ఓ మాట్లాడుతూ కోవిడ్ లో వైద్య సేవలు అందించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పారమెడికల్ సిబ్బందిని రెగ్యులైజేస్ చేసామన్నారు. మా కమిటీ రోగుల వైద్య పరీక్షల కొరకు లాబరేటరీలను, ఎక్సరే,ఈసీజీ ఆక్సిజన్ పాయింట్లు ఏర్పాటుచేసామని చెప్పారు. ఈ కార్యక్రమాన్నికార్యదర్శి డాక్టర్ సి వెంకటరమణ కార్యక్రమం నిర్వహించారు. కోశాధికారి డాక్టర్ కృష్ణ కాంత్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ వి ఆర్ హరికృష్ణ, డాక్టర్ చిన్నారి వెంకటేశ్వర్లు, డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ ఎంఎస్ హరిబాబు, డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాసులు, డాక్టర్ అర్ముగం, డాక్టర్ సూర్య సీన్ డాక్టర్ సునీత, డాక్టర్ సుబ్బారావు, నర్సింగ్ సిబ్బంది సరోజ చిట్టిలను ఘనంగా సత్కరించారు.

## గాంధీజీ ఆశయాల కోసం శ్రమిద్దాం

అభినయ్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ...మహాత్మ గాంధీ ఆశయాల కోసం శ్రమిద్దామని తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం 50వ డివిజన్ తిమ్మినాయుడుపాలెంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా పేదలకు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పిసి రాయలు, కేంద్ర ట్రస్ట్ మాజీ డైరెక్టర్, గాంధీజీ మణువరాలు సవిత సింగ్ ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూమన అభినయ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని సీఎం జగన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకారం అయిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సచివాల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. గాంధీజీ మనవరాలు సవిత సింగ్ మాట్లాడుతూ దేశ ప్రజల స్వాతంత్రం కోసం గాంధీజీ తన ప్రాణాలను అర్పించారని, అలాంటి దేశం అభివృద్ధి పదంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిసి రాయలు మాట్లాడుతూ కస్తూర్బా ట్రస్టు ద్వారా దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్, నరసింహచారి, కో ఆప్షన్ సభ్యులు శ్రీదేవి, మాజీ తిమ్మనాయుడుపాలెం సర్పంచి ఆదం సుధాకర్ రెడ్డి, చెంగల్రాయులు, మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్ లక్ష్మీషా కి స్వాగతం పలికిన తహసిల్దర్ శివప్రసాద్.



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ లక్ష్మీషా. ఎండి గృహ నిర్మాణ శాఖ నుండి లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన నేపథ్యంలో మంగళవారం వీరికి స్వాగతం పలికిన శ్రీకాళహస్తి, తిరుపతి ఆర్డీఓ లు రవి శంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య,ఏర్పేడు తాసిల్దర్ శివప్రసాద్, రేణిగుంట తాసిల్దర్ ఉదయ్ సంతోష్ తదితరులు స్వాగతం పలికారు

## "జగన్ ఎన్ని కుట్రలు చేసినా జనమంతా బాబు వెంటే"

కుప్పం, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి చంద్రబాబు పై ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా బాబు వెంటే ఉన్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిలు రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది అన్నారు. అధికారం ఉందని జగన్ రెడ్డి అండ్ కో పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు.

నూతన కలెక్టర్ లక్ష్మీషా కి స్వాగతం పలికిన – తాసిల్దర్ శివప్రసాద్.